# భయం

రచన: శ్రీ విశ్వశ్రీ

హౌరా, మద్రాసు మెయిల్‌కి ఘోరప్రమాదం వాల్తేరు స్టేషనువద్ద ఘోరసంఘటన. నిలచివున్న మెయిల్‌ని గూడ్సుబండి ఢీకొన్నది. ఫలితంగా 28 మంది అక్కడికక్కడే మరణించారు. 50 మందికి ప్రమాదభరిత గాయాలు. జరిగిన ప్రమాదానికి కారణం దర్యాప్తుచేస్తున్నారు. రెండురైల్వే భోగీలు ధ్వంసమయ్యాయి, గాయపడినవారిని ఆస్పత్రికితరలించారు, అంటూ పెద్ద పెద్ద హెడ్డింగులతో, ఫొటోలతో దినపత్రికలలో ప్రచురించారు.

'బాబూ మోహన్!' పిలిచాడు రంగారావు.

'ఏం నాన్నా?' చదువుతున్న పేపరు ప్రక్కనేపడేస్తూ అడిగాడు.

'నీకో సంబంధం చూశానురా! ఈ రోజే పెళ్లిచూపులకి వెళ్ళాలి. విజయవాడ. బాగా కలిగిన కుటుంబం. అమ్మాయి లక్షణంగా వుంటుంది. పేరు భారతి. బి. ఎ. చదివింది. కట్నంకూడ బాగానే యిస్తారు. ఏమంటావ్? రాత్రికే హౌరా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం'

'ఆఁ!' అంటూ మూర్ఛపోయాడు చంద్రమోహన్.

'ఏరా? ఏమిటిది?' కంగారుగా పరుగెత్తికెళ్ళి గ్లాసుతో నీళ్ళు తెచ్చి మొహానకొట్టాడు తండ్రి. కాసేపు తెలివితెచ్చుకొని-'నీకు వేయి నమస్కారాలు. నన్నిలా బ్రతకనియ్యి రైలు ప్రయాణం చేయించి దిక్కులేని చావనియ్యకు!'

'ఏమిట్రా? ఏమిటిది? పిచ్చిగాని పట్టలేదు కదా?'

'అదేం లేదుకాని, నువ్వేనాకు ప్రయాణం పెట్టి పిచ్చెక్కిస్తున్నావ్'

'ఏమిట్రా? ఏమిటీ సంధి ప్రేలాపన?'

'సంధిప్రేలాపనకాదు. ఇది సరిగాచూడు!' అంటూ ఆరోజు పేపరు తెచ్చియిచ్చాడు.

రైలుప్రమాదంగురించి చదివి'ఓరియిదట్రా!' అన్నాడు తేలిగ్గా.

'ఇదట్రా? అని తేలిగ్గా తీసి పారెయ్యకు. ప్రయాణమంటేనే భయమేస్తుంది. ప్రాణాలపై తీపికలుగుతుంది. రైలుప్రయాణమంటే విపరీత భయం రైళ్లు రైళ్ళు ఢీకొంటున్నాయి. టపాకాయల్లా భోగీలు ప్రేలిపోతున్నాయి. శరీరాలు మతాబుల్లా కాలుతున్నాయి. ప్రాణాలు దూది పింజల్లా ఎగిరిపోతున్నాయి.'

'ఎక్కడో కాని, అన్ని రైళ్లీ అలాగే అవుతున్నాయిట్రా మోహన్'

'ఎక్కడో అనకు ఫాదర్! ఖర్మగాలి మనం ట్రైన్‌కే ఆక్సిడెంట్ అయితే?'

'చస్తాం! చావు దగ్గరకొస్తే చావక బ్రతుకుతామట్రా?'

'చావు దగ్గరకు రావటంలేదు. మనమే దానిదగ్గరకు పోతున్నాం'

'ఇంతకూ నువ్వనేదేమిటి?'

'నేను చచ్చినా ప్రయాణం చెయ్యను.'

'ఈ వరస మరీ బాగుంది. ఇలా భయపడితే మన పనులెలా జరుగుతాయి? రైలు కాకపోతే బస్సు, అదీకాకపోతే కారు.

'ఏ రాయి అయితేనేం పళ్ళూడగొట్టుకోడానికి. ఈ సంవత్సరం పౌర్ణమినాడు భోగి పండుగ వచ్చింది. అంటే విపరీత జననష్టం. కారయినా, బస్సయినా రైల్వేగేట్లు దాటాలి. అవి దాటుతుండగా రైళ్లు ఢీకొంటున్నాయి. అంటే! చావుకి దగ్గరగా బస్సుల్లో, కారలో వెళుతున్నామన్నమాట.'

'ఇంతకీ ఏమంటావ్?'

'చచ్చినా ప్రయాణం అవను! కావాలంటే తాపీగా మోటారుబైకుమీద వెళ్దాం'

'నేను దానిమీద రాను. జ్ఞాపకం వుందా? ఒకసారి నీ బైకు, నీవూ నేను తుప్పల్లో పడ్డాం. అప్పటినుండి అదంటే నాకు భయం. దానిమీద నేను రాను.'

'ముసలివారు చావంటే మీకే అంత భయమైతే మాకెంత వుండాలి? అన్నీ అనుభవించి వయస్సు చెల్లిపోయిన మీకు బ్రతకాలని ఆశ వున్నప్పుడు, ఏ ఆశలు, అనుభవాలు తీరని వయస్సు, నూరేళ్ళ ఆయువుపై మాకు వుండదూ?'

'ఆరి పిడుగా, ఎంత మాటన్నావ్. ఆరు నూరయినా నూరు ఆరయినా నా మాట, ప్రయాణంకూడా తప్పదు.'

'అంతేనా ఫాదర్!'

'అంతే!'

'హరి దేముడా!' స్థాణువై పోయాడు.

సాయంత్రంలోపున ప్రయాణం. ఎన్నో ప్రయత్నాలు చేసాడు చంద్రమోహన్. కానీ లాభంలేకపోయింది. లెదర్ కేసులో రెండు జతలు కుక్కుకున్నాడు. చాలా కోపంగా వున్నాడు. 'ఆ మొహం చూసి పెళ్ళికూతురు నచ్చలేదనగలదు' కాస్త తెలుగు సినిమా హీరోలా లైట్ స్మయిల్ కొట్టు!' అన్నాడు తండ్రి.

రైలెక్కుతుంటే మోహన్‌కి కాళ్ళు గడగడ వణికాయి. గుండె అదిరింది. భీతిగా మృత్యుగహ్వారంలోకి వెళ్లే మేకలా రైల్వే భోగీ ఎక్కాడు. మోహన్ ప్రక్కనే కూర్చున్నాడు తండ్రి. శరీరమంతా వణికిపోతుంది. విపరీతంగా చమటలు పట్టేస్తుంది. కళ్ళు భయాన్ని వెడలగ్రక్కసాగాయి.

'ఏమిట్రా ఆ వాలకం?'

'చావు భ...భయం!'

'ఎ ఎ వెడిశావ్! పడుకో! తెల్లవారేసరి బెజవాడలో వుంటావ్.'

'నిద్ర రావటం లేదు'

'టీ పైత్యం. కాఫీ మత్తు. కాఫీ త్రాగు. నిద్ర అదే వస్తుంది' అంటూ కాఫీ పిలచి యిచ్చాడు. అది మోహన్ త్రాగాడు. కాస్సేపటికి నిద్రపోయాడు.

తల సరిగ్గా సర్ది 'వెర్రినాగమ్మ! స్లీపింగ్ పిల్స్ కలిపానని తెలియదు' అంటూ నవ్వుకున్నాడు.

హవురా ఎక్స్‌ప్రెస్ వట్టాలపై పరుగెడుతుంది. మధ్య మధ్య గర్జిస్తూ స్పీడుగా వెళుతుంది. గాలిని, చీకటిని, నిశ్శబ్ధాన్ని చీల్చుకుని సాగిపోతుంది. చిన్న చిన్న స్టేషన్స్ వెనక్కు పరుగెడుతున్నాయి. పెద్ద పెద్ద స్టేషన్స్‌లో ఆగుతూ సాగుతుంది.

'ధన్ ధన్ ఫటా ఫట్ ఢాం!' అంటూ పెద్ద శబ్ధాలు. వేగంగా వెళుతున్న ట్రైన్ దేన్నో ఢీకొంది. భోగీలు ప్రక్కకి దొర్లిపోయాయి. విరిగి ముక్కలయాయి. మరుక్షణం భయంకరమైన కేకలు, హృదయవిదారకమైన పసిపిల్లల ఆర్తనాదాలుతో ఆ ప్రదేశం మారుమ్రోగింది. స్టేషన్‌కి దగ్గరలో జరిగింది ప్రమాదం. స్టేషన్‌కి రిపోర్టెవ్వరో అందించారు. క్షణాలమీద డాక్టర్లు, నర్సులు వచ్చారు. గాయపడినవారికి కట్లుకట్ల సాగారు. మరణించినవారి శరీరాలను బైటికి తీయిస్తున్నారు. చంద్రమోహన్ కాలు విరిగిపోయింది. తండ్రి

# కార్యసాధకులైన మన కర్షకులు

**1966** జులైనుంచి దేశమంతటా ఆహారోత్పత్తికి ఒక కొత్త పథకం అమలు జరుగుతోంది. ఈ పథకం కింద దేశమంతటా సాంద్ర వ్యవసాయానికి పూనుకున్నాం. గడచిన పదిహేనేళ్ళుగా ప్రణాళికా బద్ధంగా సాధించిన అభివృద్ధినంతా అధికాహారోత్పత్తికి వినియోగించి వ్యవసాయరంగాన్ని ఉజ్జీవితం చేయడానికి ఈ పథకం ఉద్దేశించబడింది.

ఈ పథకాన్ని సులువైన భాషలో వివరించవచ్చును. ప్రతి రాష్ట్రంలో ఏడాదిపొడుగునా సాగునీటి సౌకర్యాలు కలిగిన ప్రాంతాలు అనేకం వున్నాయి. ఈ ప్రాంతాలలో నీటికి ఎద్దడి లేదు. ఈ ప్రాంతాలలో చాలా వాటిలో విద్యుత్తు సప్లైకూడా ఉన్నది. ఈ విద్యుత్తును పొలాలకి నీటి సరఫరాకి వినియోగించవచ్చును. ఈ ప్రాంతాలలో నివసిస్తున్న రైతాంగానికి వరి, గోధుమ, జొన్నవంటి పంటలకే కాకుండా వాణిజ్య పంటలకుకూడా మేలిరకం విత్తనాలు సరఫరా చేయబడుతున్నాయి. కావలసిన రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక ఔషధాలు మొదలైనవి అందజేయబడుతున్నాయి. అంతే కాక యిబ్బడి ముబ్బడిగా పంట పండించడం ఎలాగు అనే విషయమై సాంకేతిక సలహాలు అందజేయబడుతున్నాయి. ప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ పథకం ఉద్దేశ్యం ఇప్పుడు పండిస్తున్న దానికంటే సుమారు మూడింతలు పంట పండేట్లు చూడటం. ఈ పథకాన్ని జయప్రదంగా అమలుజరుపగలిగితే 1966-67లో మన వ్యవసాయోత్పత్తి 8.7 కోట్ల టన్నులు అవుతుంది. నాలుగవ ప్రణాళిక అంతంనాటికి అనగా 1970 లో ఉత్పత్తి 12 కోట్లు లేక 12.5 కోట్ల టన్నులవుతుంది అని అంచనా.

ఇతర రంగాలలోవలెనే వ్యవసాయ రంగంలోకూడా కీలకమైన పాత్ర వహించవలసినది మానవుడే. ఇప్పటికంటె ఎక్కువ ఉత్పత్తి సాధించాలంటే రైతు శాస్త్రీయ విధానాలు అవలంబించవలసి వుంటుంది. మన దేశంలో రైతు పాత పద్ధతులకు కట్టుబడి వుంటాడనీ కొత్త భావాల్నిగాని, కొత్త పద్ధతులనుగాని తేలికగా చేపట్టడని ఆరోపించడం కద్దు. కా

---

మరణించాడు. ఆ ఘోర సంఘటనకి తల్లడిల్లి పోయాడు. తండ్రి మరణానికి భోరున విలపించాడు. కాలు విరిగి జీవితం నాశనమైనందుకు రైల్వేవారిని తిట్టుకున్నాడు. అబ్బా! నా కాలు! బాధ! అంటూ ఆస్పత్రిలో వ్యధ చెందసాగాడు.

'ఒరే! మోహన్! లే! ఏమిటీ ఈ ఏడుపు? స్టేషన్ వచ్చింది.' నిద్ర లేపాడు తండ్రి.

'ఆఁ! జరిగింది కలా?' తెల్లబోయాడు మోహన్. లేచి లెదర్ కేసు తీసుకున్నాడు. ట్రైన్ దిగాడు. ప్లాట్ ఫారం జనంతో నిండి వుంది. పూలమాలలు పట్టుకెళుతున్నారు. విశేషం ఏమిటని అడగ్గా ఎవరో మంత్రిగారొచ్చారని చెప్పారు.

'అదా సంగతి. అందుకే కరక్టుగా, ప్రమాదమవకుండా వచ్చింది' అనుకుంటూ స్టేషన్ బైటికివచ్చి టాక్సీ ఎక్కారు.